www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 17 | జనవరి | 2025
పేజీలు 8

## రైతాంగ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు



### రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం

ప్రజాపక్షం/కొణిజర్ల : రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంత రావు అన్నారు. మండల పరిదిలోని తనికెళ్లలో రైతు సంఘం గ్రామశాఖ మహాసభ సిపిఐ కార్యాలయంలో గుమ్మిడెల్లి సైదారావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ మహాసభలో బాగం మాట్లాడుతూ నరేంద్రమోడి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయరంగం

మిగతా 2లో..

# అసైన్‌మెంట్‌కు భరోసా దక్కేనా..?





**-అసైన్డ్ సాగు చేస్తున్న పేద, మధ్యతరగతి రైతులు**
**-పట్టాలున్నా దక్కని భరోసా**
**-గత ప్రభుత్వ నిర్లక్ష్యం**
**-భట్టి హామీ నెరవేరేనా**

ప్రజాపక్షం/ఖమ్మం : రైతు భరోసాకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. సాగు చేస్తున్న భూమికి రైతు భరోసా వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న తరుణంలో అసైన్డ్ భూముల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు అప్పటి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసిన సందర్భంలో పలు జిల్లాల్లో జరిగిన సభల్లో అసైన్డ్ భూముల వ్యవహారాన్ని ప్రస్తావించడంతో పాటు పలు చోట్ల భూములను పరిశీలించారు. అసైన్డ్ భూములు చేతులు మారితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ భూములను స్వాధీనం చేసుకుంటామని పేదల ఆధీనంలో ఉంటే సర్వ హక్కులు కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాకు సంబంధించి సాగులో ఉన్న భూములన్నింటికి వర్తింపజేయాలని భావిస్తున్నది. ఆ దిశగా అధికార యంత్రాంగం సాగు భూములకు సంబంధించి సర్వే కూడా నిర్వహిస్తున్నది. కాని గత ప్రభుత్వం అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వకపోగా రైతు భరోసాను కూడా వర్తింపజేయ లేదు. అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన రియల్ఎస్టేట్ వ్యాపారులకు, ధనవంతులకు

మిగతా 2లో..

## అడిగినంత చందా ఇవ్వండి..
# లేదంటే ఫిర్యాదు



**-ఫిర్యాదులతో వణికిస్తున్న అధికార పార్టీ నేతలు**
**-సెటిల్ చేసుకోండి అంటున్న అధికారులు**
**-వత్తాసు పలుకుతున్న ప్రజాప్రతినిధి**
**-తీవ్ర చర్చనీయాంశమైన చందాల దందా**

ప్రజాపక్షం/ఖమ్మం : వ్యాపారులు, ఉద్యోగులు అనే తేడా లేకుండా చందా విషయంలో ఓ నిర్ణయం తీసుకుని అంత మొత్తం ఇవ్వాల్సిందేనని ఇటీవల కొందరు హుకుం జారీ చేస్తున్నారు. చేసే వ్యాపారం, ఉద్యోగ స్థాయి లేదా ఇతరత్రా వ్యవహారాలను పరిశీలించకుండా అడిగినంత ఇవ్వాల్సిందేనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. అడిగినంత ఇవ్వకపోతే ఫిర్యాదులు చేసి ముప్పతిప్పలు పెట్టి కాళ్ల బేరానికి వచ్చేలా చేసుకుంటున్నారు. ఈ తంతు ప్రస్తుతం వైరా నియోజక వర్గంలో విస్తృతంగా సాగుతుంది. బెదిరింపులకు పాల్పడుతున్నారని వ్యాపార వాణిజ్యాలకు సంబంధించి అడ్డంకులు సృష్టిస్తున్నారని అధికారులకు

మిగతా 2లో..

## అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు



**-రూ. 100కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ**
**-హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి మార్కెట్ నిర్మాణానికి ప్రణాళికలు**
**-అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల**

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : మార్కెట్‌లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి

మిగతా 2లో..

# అసైన్‌మెంట్‌కు భరోసా దక్కేనా..?

(మొదటిపేజీ తరువాయి)
రైతు భరోసాను వర్తింపజేసి పట్టాలు చేతిలో పెట్టిన ప్రభుత్వం పేదల పట్ల మాత్రం తీవ్ర వివక్ష ప్రదర్శించింది. అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైన ప్రభుత్వం పట్టించుకోలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు అసైన్డ్ భూములను కొనుగోలు చేసి వెంచర్లు వేసినా డొంకలు, ఇతరత్రా మిగులు భూములను కలిపేసుకున్నా అధికార యంత్రాంగం గత ప్రభుత్వంలో చేష్టలూడిగి చూస్తుండిపోయింది తప్ప చర్యలు తీసుకోలేదు. 1977కు ముందు అసైన్డ్ భూములు ప్రభుత్వ భూములు, ఇతరత్రా భూములు ధనవంతులు, వ్యాపారుల చేతుల్లోకి వెళ్తున్నాయని అప్పటి ప్రభుత్వం 1977లో భూ పరిరక్షణ, బదిలీ చట్టాన్ని తీసుకు వచ్చింది. అసైన్డ్ భూములను అర్హత లేని వ్యక్తులు కొనుగోలు చేసినా, ఆక్రమించినా చర్యలు తీసుకోవడంతో అసైన్డ్ భూములకు రక్షణ ఏర్పడింది. 1970 నుంచి 1980 మధ్య కాలంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బంచరాయి, అసైన్డ్, దేవాలయ భూములు, ప్రభుత్వ మిగులు భూములను భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేసి సాగును ప్రోత్సహించింది. ఓ దశలో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ప్రోత్సాహకాలను కూడా ఇచ్చింది. 2018లో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 4233 మెమోను 2018 మార్చి 19న జారీ చేసింది. దీనితో అంతకు ముందు అసైన్డ్ కొనుగోలు చేసిన బడా వ్యాపారులు, భూస్వాములకు సైతం పట్టాలు చేసుకునే అవకాశం లభించింది. దీనితో ఒక్కసారిగా అసైన్డ్ భూములు పెద్ద మొత్తంలో చేతులు మారాయి. లక్షల ఎకరాల అసైన్డ్ భూమి పట్టా భూమిగా మారిపోయింది. అటువంటి వారికి రైతు భరోసా వర్తిస్తుంది కాని అసైన్డ్ సాగు చేసుకుంటున్న చిన్న, సన్నకారు రైతులకు మాత్రం వర్తించడం లేదు. సాగులో ఉన్న భూములకు అసైన్డ్, పట్టా లేదా ఇతరత్రా భూముల మధ్య తేడాలు చూడకుండా సాగులో ఉన్న ప్రతి భూమికి రైతు భరోసా వర్తింపజేయాలని అసైన్డ్ భూములు, బంజర భూములు, దేవాలయ భూములు సాగు చేసుకుంటున్న రైతులు కోరుతున్నారు. అన్యాక్రాంతమైన అసైన్డ్ బంచరాయి భూములను తిరిగి సర్వే ద్వారా నిర్ధారించి రాష్ట ఉప ముఖ్యమంత్రిగా భట్టివిక్రమార్క ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు వెంచర్లలో అసైన్డ్ భూములకు సంబంధించి ఫిర్యాదులు ఉన్నాయి. ఖమ్మంజిల్లా కొణిజర్ల మండలానికి సమీపంలో ఒక వెంచర్ ప్రభుత్వ డొంకను కలుపుకుని వెంచర్ వేసి విక్రయించినా అక్కడి రెవెన్యూ యంత్రాంగం నోరుమెదపలేదు. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే. పట్టణాలు, నగరాలకు సమీపంలోని అసైన్డ్ భూముల ధరలు ఇప్పుడు కోట్లలో ఉన్నాయి. వాటన్నింటిని పేదల వద్ద నుంచి ఆక్రమించుకుని వ్యాపార వాణిజ్య అవసరాలకు వినియోగించుకున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్, బంజర భూములకు సంబంధించి సాగులో ఉన్న పేదలకు లబ్ధి జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అడిగినంత చందా ఇవ్వండి.. లేదంటే ఫిర్యాదు

(మొదటిపేజీ తరువాయి)

ఫిర్యాదు చేస్తే అవును మాకు ఫిర్యాదు అందింది మీ అనుమతులు రద్దు చేస్తాం, చర్యలు తీసుకుంటాం మాకు రాజకీయ ఒత్తిడి ఉంది ఎంతో కొంత ఇచ్చి మీరు సెటిల్ చేసుకోండి అంటూ ఉచిత సలహా ఇస్తున్నారు. రెండు రోజుల క్రితం ఓ జిల్లా స్థాయి అధికారిణి ఓ వ్యాపారికి ఇదే సలహా ఇస్తూ మీరు సెటిల్ చేసుకోకుంటే వారు ఫిర్యాదులో పేర్కొన్నట్లే అంతా జరుగుతుంది. ఇక మీ ఇష్టమని ఏకంగా ఒక హెచ్చరికే జారీ చేశారట. అధికారుల తీరు ఇలా ఉందని ప్రజాప్రతినిధి వద్దకు వెళితే ఇంతకు మించిన వ్యవహారం అక్కడ జరుగుతుందని నియోజక వర్గంలోని వ్యాపారులు, క్షేత్ర స్థాయి అధికారులు వాపోతున్నారు. మీరు అడిగినంత ఇచ్చుకోలేమంటే వెంటనే ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధికి ఓ ఫిర్యాదు వెళ్లడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఇప్పటికీ ఫిర్యాదుల పరంపర కొనసాగుతూనే ఉంది. కేవలం చందాల దందాలపై ఆధారపడే వారు ఆర్థిక అరాచకశక్తులుగా మారి ఇబ్బందులు పెడుతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇక మండల కార్యాలయాల్లో వీరు చెప్పిందే జరగాలి. అంతకు మించి అధికారులు ఓ అడుగు ఇటు అటు వేసినా ఫిర్యాదు అనే ఆయుధాన్ని వెంటనే తీయడం లేదంటే ప్రజాప్రతినిధులకు ఫోన్లు చేసి ఇబ్బంది పెట్టడం చేస్తున్నారు. ప్రతి మండలంలోనూ రెండు, మూడు గ్రూపులు ఉండడంతో ఈ నియోజక వర్గంలో అధికార యంత్రాంగం నలిగిపోతుంది. ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు చెప్పిందే తడవుగా అధికారులపై చర్యలకు ఉపక్రమించడం, ఫోన్లు చేసి మావాడే తప్పనిసరిగా చేయాలంటూ హుకుం జారీ చేసే ముందు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఒకప్పుడు రాజకీయ నేతల పైరవీలు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండేవి. మండల కార్యాలయాల వద్ద న్యాయమైన సమస్యకు పరిష్కారం దొరకని పక్షంలో రాజకీయ నేతలు జోక్యం చేసుకుని లబ్ధి జరిగేవిధంగా చూసేవారు. కాని ఇప్పుడు ఎక్కువ మంది రాజకీయ నేతల పైరవీలు వారి ఆర్థిక లబ్ధి కోసమే ఉండడం శోచనీయం. మన నాయకుడు చెప్పాడు లే అని అధికారులపై ఒత్తిడి పెంచుకుంటూ పోతే అననుకూల ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. గత ప్రభుత్వంలో అధికారుల నిర్ణయాలకు తావు లేకుండా రాజకీయ నేతలే నిర్ణయాలు చేశారన్న ఆరోపణల నేపథ్యంలోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వచ్చింది. అదే పరిస్థితి ఇప్పుడు కూడా పునరావృతమైతే అప్పటిలాగే ఇప్పుడు కూడా ప్రజలు ఆలోచించే అవకాశం ఉంది. ఈ చందాల దందాపై అధికార పార్టీ నేతలు, జిల్లాకు చెందిన మంత్రులు కూడా పరిశీలన చేయాలని కోరుతున్నారు.

# అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)
జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకర మని దీనికి గల కారణాలు ఇంకా తెలియ రాలేదని ప్రస్తుతం పోలీసులు విచారణ చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రమాదంలో పత్తి బేళ్లు తగల బడుతున్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించా మని వెంటనే ఫైరింజన్ రావడం వల్ల ప్రమాద విస్తృతి తగ్గిందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు, ప్రమాదం ఎందుకు జరిగిందో తెలుసుకోవాల్సి ఉందని, మార్కెట్‌లో ఉన్న భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగింద న్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు రూ. 100 కోట్లతో ఆధునీ కరణ పనులు ప్రారంభిస్తామని త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశా లంగా ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా ఉండాలని, మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా ఉండాలన్నారు. హైదరాబాద్‌లో రూ.1000 కోట్ల నుంచి రూ. 2000 కోట్లు ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని, విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగు రోడ్డు, రిజినల్ రింగు రోడ్డు మధ్యలో 400 ఎకరాల్లో ప్రపంచంలోనే మేటి మార్కెట్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రైతులకు, వ్యాపారులకు సౌకర్యం గా ఉండేవిధంగా ఎవరు నష్టపోకుండా ఉండేవిధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందన్నారు. నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చే లోగా మిర్చి పంటను పత్తి మార్కెట్‌లో కూడా అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఖమ్మం మార్కెట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఖమ్మం మార్కెట్ పై ఒత్తిడి తగ్గించేందుకు మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఖమ్మం ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టా లని మంత్రి తెలిపారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని వర్షాకాలం లోపు మార్కెట్‌కు స్వరూపం రావాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ, జిల్లా మార్కెటింగ్ అధి కారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు, పలువురు నాయకులు, వ్యాపారులు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు

(మొదటిపేజీ తరువాయి)

కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ వ్యవసాయరంగాన్ని దెబ్బతీసేందుకు నిరంతరం కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను పాలకులు విస్మ రిస్తున్నారని విమర్శించారు. రైతుఉద్యమాన్ని ఆపాలనుచూసే కుట్రలను మానుకోవాలని లేకుంటే గల్లీనుంచి ఢిల్లీదాకా రైతుల ఐక్య ఉద్యమాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరిం చారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సమగ్ర వ్యవ సాయ పంటలకు మద్దతుధర చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సాదాబైనామాద్వారా రైతులందరికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని, పంటల భీమా పథకం ఏర్పాటు చేసి అమలు చేయాలని అన్నారు. గ్రామగ్రామాన వ్యవసాయ గోదాములు నిర్మించాలని రైతులకు హెల్త్ ఇన్సూరెన్స్ పదిలక్షల వరకు వర్తించేలా కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలో రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా నాయకులు యర్రా బాబు, పివిరావు, కూచిపూడి రవి, సిపిఐ తనికెళ్ల గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, రైతుసంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య, ఎస్టీయు నాయకులు గడల భాస్కర్‌రావు, లేడిబోయిన గోపాల్‌రావు, రైతునాయకులు పెదమళ్ల రత్తమయ్య, లకావత్ రాములు, బాసా నాగరాజు, తది తరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు ఈనెల 18 నుండి 24 వరకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఖమ్మం బార్ అసోసియేషన్ క్రీడల కార్యదర్శి ఎ. యుగంధర్ తెలిపారు. జనవరి 18న చెస్ పోటీలు, 19న క్రికెట్, 20న షటిల్ , 21న వాలీబాల్, 22న అథ్లెటిక్స్, 23న కబడ్డీ, 24న పాటల పోటీలు జరుగుతాయని ఔత్సాహికులు పాల్గొనవచ్చునని యుగంధర్ తెలిపారు.

# నేడు అశ్వారావుపేట మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే జారె

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే జారె ఆదినా రాయణ పర్యటించనున్నారు. అశ్వారావుపేట మండలంలో రూ.74.5లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నట్లు క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి వట్టి వెంకట్రావు తెలిపారు. ఉదయం 9గంటలకు కొత్తకావడిగుండ్లలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం, 10.30గంటలకు అనంతరాంలో కల్వర్టు శంకుస్థాపన, 11.30గంటలకు కోయరంగాపురంలో బ్రిడ్జి పనులకు శంకుస్థాప, 12.30గంటలకు వేదాంతపురంలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. అలాగే 1.30గంటకు కేశప్పగూడెం, 3గంటలకు గుర్రాల చెర్వులో గ్రామపంచాయతీ భవనం ప్రారంభిస్తారని తెలిపారు. అధికారులు, నాయకులు, కార్య కర్తలు ఈ పర్యటనకు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# స్త్రీశక్తి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/చింతకాని :** స్త్రీశక్తి రుణాలను పొందిన మహిళలు తీసుకున్న రుణాలను సద్వి నియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని డీఆర్డీవో సన్యాసయ్య లబ్దిదారులకు సూచిం చారు. గురువారం చింతకాని మండలం నాగు లవంచలో ఏర్పాటు చేసి స్త్రీ టీకేఫ్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకేఫ్ నడుస్తున్న తీరును నిర్వహకురాలు మల్లీశ్వరి ని అడిగి

తెలుసుకున్నారు. రోజువారి పెట్టుబడి అమమకం వివరాలు తెలుసుకున్నారు. తీసుకున్న రుణా లను సక్రమంగా సద్వినియోగం చేసుకుని రీపేమెంట్ సక్రంగా చేసుకోవాలన్నారు. ఈకార్యక్ర మంలో డెయిరీ మేనేజర్ లక్ష్మ ణరావు, సీసీ మమత, వివోఏ గురిజాల విక్టరియా , స్త్రీ టీకేఫ్ నిర్వహకురాలు జొన్నలగడ్డ మల్లీశ్వరి పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైరు చోరీ

**ప్రజాపక్షం/చింతకాని :** మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైరును ఈనెల 3వ తేదిన గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఈ ఘటనపై గురువారం చింతకాని విద్యుత్‌శాఖ ఏఈ చావా శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

# మోతాదుకు మించి యూరియా వాడొద్దు

**ప్రజాపక్షం/చింతకాని :** యాసంగి పంటల కు మోతాదుకు మించి యూరియా వాడొ ద్దని జిల్లా వ్యవసాయాధికారి ధనసరి పుల్ల య్య పేర్కొన్నారు. గురువారం చింతకాని మండలంలో పలు ఫెర్టిలైజర్ దుకాణాలను, చింతకాని, నాగులవంచ సహకార సంఘా లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాముల్లో నిల్వలను ,రికార్డులు పరిశీలిం

చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నానో యూరియా వినియోగం పై అవగా హన కల్పించాలని సిబ్బందికి డీలర్లకు సూచించారు. డీలర్లు ఎప్పటికప్పుడు రిజిష్టర్లు నిర్వహిం చాలన్నారు. ఈకార్యక్రమంలో ఏవో మానస, నాగులవంచ సహకార సంఘ చైర్మన్ నల్లమోతు శేషగిరిరావు, చింతకాని , నాగులవంచ సహకార సంఘ సీఈవోలు మారగాని శ్రీనివాసరావు, యాలముడి శ్రీనివాసరావు, ఏఈవోలు, సహకార సంఘ సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

# 23న స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక

-గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలన
-పాల్వంచ, కొత్తగూడెంలో పలు ప్రాంతాల్లో పర్యటన



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు ఈనెల 20న రావాల్సిన కేంద్ర బృందం 23వ తేదీన పర్యటిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం చరవాణిలో కేంద్ర బృందం పర్యటన కోసం చర్యలు తీసుకోవాలని కోరగా ఈనెల 23న జిల్లాకు బృందాన్ని పంపించేలా చర్యలు తీసుకుంటానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఈ బృందం పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాల్లో పర్యటిస్తారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం అక్కడ పలు భూములను గుర్తించామని అక్కడ సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కు లేఖ రాశారు. అంతేకాకుండా సర్వే కోసం నిధులు కూడా మంజూరయ్యాయని, జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి పలు అనువైన ప్రాంతాలను గుర్తించామని ఆ ప్రాంతాల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా వెంటనే సర్వే చేపట్టాలని కోరారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు విమానాశ్రయ ఏర్పాటు పరిశీలనకు ఆరుగురు సభ్యుల ప్రత్యేక బృందం వస్తున్నట్లు తెలిపారు.ఈ బృందంలో ఏరో ప్లానింగ్ ఇంజనీర్ అబ్దుల్ అజీజ్, ఆర్కిటెక్ మహ్మద్ సఖిబ్, ఆపరేషన్స్ ఇంజనీర్ ప్రశాంత్ గుప్తా, సిఎన్ఎస్ ఆర్. దివాకర్, ఇంజనీర్ మనీష్ జోన్వాల్, ఎఫ్‌పిడి ప్రవీణ్ ఉన్నికృష్ణాన్ రానున్నట్లు మంత్రి తెలిపారు. ఈ బృందం పర్యటనకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చూడాలని, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ (భూసేకరణ), ఫారెస్ట్, వాటర్ రిసోర్సెస్, ఎవియేషన్ బృందాన్ని వారికి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి తుమ్మల ఆదేశించారు. పర్యటనకు వచ్చే బృందానికి వారు కోరిన సమాచారం ఇచ్చేలా సంబంధిత విభాగాలు సిద్దంగా ఉండాలని వారి పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తెలిపారు. విమానాశ్రయ ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాల రూపురేఖలు మారతాయన్నారు. వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, వాణిజ్యపరంగా, పర్యాటక పరంగా, పారిశ్రామిక పరంగా జిల్లా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం ప్రాంతానికి దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు కోసం సహకరిస్తున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్అండ్‌బి శాఖ మంత్రి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు.

# పోరాటాలు కొత్తేమీ కాదు..

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** కుటిల రాజకీయాలు..అధికార అవాంతరాలు ఎదురైనా సిపిఐ పార్టీ బలీయమైన శక్తిగా ఎదగడంలో చేసిన పోరాటాలు తమకు కొత్తేమీ కాదని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ అన్నారు. బుధవారం రాత్రి ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిపిఐ పార్టీ, దండి భాస్కర్ మెమోరియల్‌ట్రస్ట్, ఏఐవైఎఫ్, మహిళసమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి శేషగిరి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు...ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచాన చేరి సిపిఐ పార్టీని ఏదులాపురం పంచాయతీలో కనుమరుగు చేయాలని చూసిన అనేక మంది ఆఖరికి కనుమరగయ్యారన్నారు. ఆర్థిక, అధికార బలం ఉన్నవారే ఎర్రజెండాను ఎదుర్కోలేకపోయారని, కానీ ఇప్పుడు కొత్త బిచ్చగాళ్లు తామేదో చేస్తామని ఉడత ఊపులు ఊపుతున్నారన ఎద్దేవా చేశారు. అధికారం ఉన్న లేకున్నా ప్రజల పక్షాన అండగా ఉండటంతో పాటు అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచినట్లు తెలిపారు. తొలుత జానపద కళాకారుడు ఆరెంపులు సతీష్ బృందం ప్రత్యేక గీతలు, చిన్నారుల నృత్యాలు చేశారు. అనంతరం మొదటి బహుమతి గెలుపొందిన పసుపులేటి పద్మకి మిక్సర్‌గ్రైండర్, ద్వితీయ బహుమతి గెలుపొందిన లోహితకి మిక్సర్ జ్యూసర్, తృతీయ బహుమతి గెలుపొందిన గుమ్మాల కృష్ణవేణికి బిర్యానీ సామాగ్రి కిట్టు, 16మందికి కన్సోలేషన్, పాల్గొన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, ఖమ్మంరూరల్ మాజీ ఎంపీపీ మేళ్లచెర్వు లలిత, మండల సమితి సభ్యులు మిడకంటి పెద్ద వెంకట్‌రెడ్డి, ఘనపారపు వీరయ్య, ఘనపారపు నాగయ్య, వెంపటి సురేందర్, దండి రంగారావు, వెన్నం భాస్కర్, పొన్నెకంటి రామకృష్ణ, నారపాటి రవి, యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఘనపారపు ఉపేందర్, మేళ్లచెర్వు సాయి, పొన్నెకంటి అఖిల్, ఏఐటీయూసీ నాయకులు శ్రీను, మేళ్లచెర్వు గురవయ్య, పొన్నెకంటి చక్రవర్తి, బద్దల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న సురేష్ నాయక్

-రూ. 30వేల ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గిరిజన కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యాకుసుమాలకు రూ. 30వేల ఆర్థిక సాయాన్ని సురేష్ నాయక్ అందించారు. సురేష్ నాయక్ చేస్తున్న సేవల గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న రఘునాథపాలెం మండలం రాములుతండాకు చెందిన ఓ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన బాణోత్ మాన్‌సింగ్, మంగి దంపతులు తమ పిల్లల విద్యకు సాయం చేయాలని సురేష్ నాయక్‌ను కలిసి వేడుకున్నారు. సురేష్ నాయక్ ఇచ్చిన మాట ప్రకారం రాములుతండాలోని వారి ఇంటి వద్దకు వెళ్లి రూ. 30వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి పెద్ద కుమార్తె సుప్రియ కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీలో ఫైనల్ ఈయర్ చదువుతుంది. రెండవ కుమార్తె ప్రియ డిగ్రీ పూర్తి చేసి యూనివర్సిటీలో క్యాట్ కోచింగ్ తీసుకుంటుంది. కుమారుడు ఈశ్వర్ ఉత్తరప్రదేశ్‌లోని మిర్జాపూర్‌లో బికాం అనార్స్ సెకండ్ ఈయర్ చదువుతున్నాడు. వారి విద్యా అవసరాల కోసం ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందించిన సురేష్ నాయక్‌కు ఆ కుటుంబంతో పాటు తండావాసులు ధన్యవాదాలు తెలిపారు. సురేష్ నాయక్ చేస్తున్న సేవలకు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజక వర్గ ఆత్మ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్నచారి, కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాయక్, బండి వెంకన్న, బోడ మోతీలాల్, బానోత్ కోటేష్ నాయక్, చంద్రం, రిటైర్డ్ ఏఎస్ఐలు బోడ తావుర్యా నాయక్, బానోత్ తావుర్యా నాయక్, బోడ లకుపతి, చిన్నయ్య నాయక్, శేషరెడ్డి, వెంకట్, సత్తార్, వెంకట్రాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

-ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఈవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ ఆవరణలోని ఈవిఎం గోడౌన్‌ను నెలవారి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి అవి పని చేస్తున్నాయి లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్ స్వామి, ఎన్నికల డిటి అన్సారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దులపల్లి సహకార సంఘంగా ఏర్పాటు చేయాలి





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ది.ఆంధ్రాబ్యాంక్ కర్షకసేవా సహకార సంఘం కింద ఉన్న ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలను విడదీసి మద్దులపల్లి నూతన సహకారసంఘంగా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఖమ్మంనగరంలో డీసీఓని కార్యాలయంలో కలసి వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అంబటి సుబ్బారావు, జిల్లా యువజనకాంగ్రెస్ నాయకులు తమ్మినేని నవీన్, మండల నాయకులు ఏటుకూరి సుధాకర్, వేగినాటి రంగారావు, గురునారాయణ, అంజయ్య, శ్రీనివాస్‌రావు, అంబటి వెంకరమణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి



**ప్రజాపక్షం/చింతకాని :** ఈనెల 26 నుంచి అమలు చేయనున్న నాలుగు సంక్షమ పథకాలు అర్హులందరికీ అందాలని,పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. గురువారం చింతకాని మండలం పాతర్ల పాడు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే,రేషన్ కార్డు ,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే తీరును ఆకస్మీకంగా పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా లబ్దిదారులను గుర్తించాలన్నారు.ఈ నెల 20 నుంచి గ్రామసభల నిర్వహణకు ప్రణీళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యానికి తావు లేకుండా సర్వే పగడ్బందీగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కూరపాటి అనంతరాజు, పంచాయతీ కార్యదర్శి శేఖర్ ఏఈవోలు గ్రామపంచాయతీ ,ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు..



**ప్రజాపక్షం/చింతకాని :** జిల్లాలో యూరియా పుష్కలంగా ఉందని ఎలాంటి కొరత లేదని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య పేర్కొన్నారు. గురువారం చింతకాని సహకార సంఘంలో యూరియా నిల్వలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతులు మార్క్‌ఫెడ్ ద్వారా గడ్డలు కట్టిన యూరియా వస్తుందని ఆయన దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన డీఏవో మార్క్‌ఫెడ్ డీఎంకి ఫోన్ చేసి మంచి యూరియా పంపించాలని ఫోన్‌లో కోరారు. మండలంలో మరోమ నాలుగు సేల్ ఫాయింట్‌లు ఇవ్వాలని చింతకాని సిఈవో శ్రీనివాసరావు కోరగా ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరాజు,మండల వ్యవాసయాధికారి మానస,సీఈవో మారగాని శ్రీనివాసరావు, ఏఈవో తేజ గిర్దావర్ జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాడెరీ సభ్యత్వ నమోదు పూర్తిచేయాలి



**ప్రజాపక్షం/చింతకాని :** మండలంలోని ప్రతి మహిళకు ఇందిరా డైరీ సభ్యత్వ నమోదు పూర్తిచేయాలని డిఆర్డీవో సన్యాసయ్య సెర్ప్ స్బిందిని ఆదేశించారు. గురువారం చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో సెర్ప్,ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సన్యాసయ్య మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ , స్త్రీశక్తి రుణాల లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈజీఎస్ సిబ్బంది పశువుల షెడ్,కోళ్ల ఫారం షెడ్‌ల లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం జగన్నాధపురంలో జరుగుతున్న ఇందిరాడెయిరీ బల్క్‌మిల్క్ చిల్లింగ్ పాయింట్ నిర్మాణ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఈ సమావేశంలో ఏపీఎం శ్రీనివాసరావు,సీసీలు,ఈజీఎస్ ఏపీవో కోటయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియుల విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆల్ ఇండియా పిలుపులో భాగంగా భారత కార్మిక సంఘాల సమైక్య బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణం, విస్తరణకై జనవరి 18న కొత్తగూడెంలో నిర్వహించే ఐఎఫ్‌టియుల విలీనా సభను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన ప్రచార వాల్ పోస్టర్లను శుక్రవారం ఆళ్లపల్లి మండల పరిధిలోని అనంతోగు గ్రామ పంచాయితీలోని అనంతోగు గ్రామంలో అమాలి కార్మికులతో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రగతి శీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు యనగంటి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మిక హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకై ఉద్యమించాలని, ప్రవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలను ప్రతిఘటించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. జనవరి 18న కొత్తగూడెంలో నిర్వహించే ఐఎఫ్‌టియుల విలీన సభ, ర్యాలీకి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గుగ్గల లక్ష్మయ్య, ఓకే ఉపేందర్, కోర వెంకటేశ్వర రావు, ఓకే రాంబాబు, ఓకే ఆదినారాయణ, గుగ్గల వినోద్, వాసం రమేష్, ఈసం పాపారావు, ఓకే సుధాకర్, గలిగసాయి, ఓకే వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రత్తయ్యకు ఘన నివాళి



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలం రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన పతంగుల రత్తయ్య దశదినకర్మలలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ పాల్గొని రత్తయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సొందే కుటుంబ రావు, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య మణుగూరు మండల అధ్యక్షురాలు బోలగాని సమ్మక్క, ఉపాధ్యక్షురాలు కోడిమేల సుజాత (ఏఐటియుసి) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు మధు పాల్గొని నివాళులర్పించారు.

## వేణుగోపాల స్వామి గుడిలో పాయం ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/మణుగూరు:** పట్టణ పరిధిలోని కాకతీయుల నాటి పురాతన నీలకంఠేశ్వ స్వామి దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకారం ముగించుకొని వస్తుండగా మార్గం మధ్యంలో ఉన్న వేణుగోపాల స్వామి గుడిని సందర్శించి పాయం వెంకటేశ్వరుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పవిత్రను కాపాడుతున్న కమిటి సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చలో భద్రాచలం మహా ధర్నాను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షే మ పరిషత్ మండల అధ్యక్షులు చందా రామకృష్ణ ఆద్యక్షతన జనవరి 20 న ఛలో భద్రాచలం కార్యక్రమం కరపత్రాలను గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర, జిల్లా కోశాధికారి సోలం రామారావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర మాట్లాడుతూ 20వ తేదీన తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న భద్రాచలం, ఉట్నూరు, ఏటూరు నాగరం ఐటీడీఏలలో జరిగే మహా ధర్నా కార్యక్రమం లో ఆదివాసీ ప్రజలతో కలిసి ప్రభుత్వ అధికారుల ద్వారా జి ఓ నెంబర్ 3 చట్టం గా మార్పు చేసే వరకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ పోరాటం కొనసాగుతున్నదని, దానిని ఆదివాసీ ప్రజల సహాయ సహకారాలు అవసరం అన్నారు. ప్రధానంగా జిఓ నంబర్ 3 చట్టం గా మార్పు చేసే విధంగా ప్రభుత్వం అడుగులు వేయాలన్నారు. 976 సంవత్సరంలో అక్రమ వలస లంబాడీలను ఎస్ టి హోదా రద్దు చేయాలని, అదే విధంగా 1/70, ఎల్‌టిఆర్, పెసా, ఆర్ఎఫ్ఆర్ చట్టాలను ప్రభుత్వ అధికారులు పటిష్ఠం గా అమలు చేయాలన్నారు. ఏజెన్సీ లో ప్రభుత్వం జి ఓ నంబర్ 33, ఇందిరమ్మ కమిటీ లు రద్దు చేసి, పెసా కమిటీ ల ద్వారా ఎన్నిక జరగాలని ప్రధాన డిమాండ్ తో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యం లో చేపట్టే ఐటిడిఏ భద్రాచలం మహా ధర్నా కు ఆదివాసీ తెగల ప్రజానీకం, ఆదివాసీ సంఘాలు, ఆదివాసీ, ప్రజా ప్రతినిధులు, నిరుద్యోగులు, మేదావులు, విద్యార్థులు అధిక సంఖ్య లో తరలి వచ్చి మహా ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్రమంలో జిల్లా కోశాదికారి సోలం రామారావు, కరకగూడెం జేఏసీ నాయకులు పొలెబోయిన సర్వేశ్, కలం వేణు, నాగ కృష్ణ, స్వామి ప్రసాద్, గణేష్, సంపత్, ఉదయ్, ప్రవీణ్, చర్ప సాంబ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అందుబాటులో లేని వినోదం..!

-అన్ని టికెట్ ధరలు రూ.175
-ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్


(ఫైల్)

**ప్రజాపక్షం/మణుగూరు:** పట్టణ పరిధిలోని థియేటర్ యాజమాన్యం ప్రేక్షకులకు చుక్కలు చూపిస్తుంది. కొత్త సినిమా పేరుతో భారీ దోపిడి చేస్తూ ఓకో టిక్కెట్‌కు 175 రూపాయలు వసూళ్ళు చేస్తూ... కనీస వసతుల కల్పనలో నిర్లక్ష దొరణి వహిస్తుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సామాన్యులకు టికెట్ ధర అందుబాటులో ఉండాలని 50 రూపాయాల టికెట్‌ను కూడ తప్పని సరిగా ఇవ్వాలని ఆదేశాలు ఉన్నా,థియేటర్ యాజమాన్యం మాత్రం కేవలం 175 రూపాయల టికెట్‌ను మాత్రమే విక్రయిస్తూ, సామాన్యులకు సినిమా అందుబాటులో లేకుండా చేస్తుంది. అంతే కాకుండా ప్రేక్షకులకు కనీస వసతుల కల్పన కూడ యాజమాన్యం నిర్లక్ష దోరణి అవలంబిస్తుంది. సినిమా థియటర్ లోని మరుగుదొడ్ల నిర్వహన సరిగా లేక దురువాసన వెదజల్లుతున్న పట్టించుకొక పోవటం దారణం అని ప్రేక్షకలు వాపోతున్నారు. టికెట్ ధర 175 రూపాయలు వసూళ్ళు చేస్తున్న సినిమా ప్రారంభమైన కొద్ది సేపటికే ఏసి ఆపివేవయటంతో ప్రేక్షలు ఉక్కపోతతో ఇబ్బందు పడుతున్నారు. ఏసి వేయమని, వసతులు సరిగా లేవని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని ప్రేక్షలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారుల స్పందించి ప్రేక్షకులను మోసం చేస్తున్న సత్యబాస్కర యాజమాన్యంపై చర్యలు తీసుకొవాలని ప్రజలు కొరుతున్నారు.

# ఎక్కడ చూసినా నకిలీ నోట్లే..!?

వాటిని గుర్తించడం ఎలానో తెలుసుకుందాం..





**ప్రజాపక్షం/మణుగూరు రూరల్:** ప్రస్తుతం చాలా చోట్ల దొంగ నోట్లు కలకలం రేపడం అక్కడక్కడ చూస్తూనే ఉంటాం. అయితే చాలామంది కూడా మనం దుకాణాల్లోకి ఐదు వందల రూపాయలు నోటు తీసుకెళ్లి ఇస్తే అతను కాసేపు ఈ నోటు మంచిదా లేదా నకిలీదా అని చూస్తాడు. ఎందుకంటే ప్రస్తుత రోజుల్లో ఎవరిని కూడా నమ్మేటువంటి పరిస్థితి లేదు. దేనికైతే డిమాండ్ ఎక్కువగా ఉంటుందో దాన్ని అలుసుగా తీసుకొని చాలామంది కూడా పలు రకాలుగా మోసాలు చేస్తున్నారు. ప్రస్తుతం మన భారతదేశంలో ఎక్కువగా ఐదు వందల రూపాయల నోట్లే చెలామణి లో ఉన్నాయి. కాబట్టి చాలామంది కేటుగాళ్లు నకిలీ ఐదు వందల రూపాయల నోట్లను తయారు చేస్తున్నారు. కాబట్టి ఇప్పుడు మనం ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. ఎక్కడ చూసినా కూడా ప్రతిదీ నకిలీమయంగానే ఉంది. చివరికి ఈ కేటుగాళ్లు కరెన్సీ నోట్లను కూడా నకిలీవి తయారు చేస్తున్నారు. మన దగ్గర ఉన్నటువంటి డబ్బులు కూడా ఒక్కొక్కసారి నకిలీ అని అనిపిస్తూ ఉంటాయి. చాలా సందర్భాల్లో భయపడాల్సి వస్తుంది. ఇక 201819 వ సంవత్సరంలలో ఏకంగా 21865 మిలియన్ నకిలీ నోట్లు ఉన్నాయని పార్లమెంట్లో సమర్పించిన గణంకాల ప్రకారం తెలిసింది.రెండు వేల రూపాయల నోట్లు రద్దుచేసి కేవలం ఐదు వందల రూపాయలు, రెండు వందల రూపాయలు, వంద రూపాయలు, యాభై రూపాయల నోట్లను వాడుకలో ఉంచారు. కాబట్టి ఎక్కువగా ఐదు వందల రూపాయల నోట్ల సంఖ్య భారీగా పెరిగిపోయింది. ఇప్పుడు మనం వాడుతున్న నోటు అసలైనదా లేదా నకిలీదా అనేది మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఐదు వందల రూపాయల నోటు కొలతలు 22mmx 150mm ఉంటుంది. అలాగే ఈ నోట్‌పై దేవా నాగరి ఐదు వందల రూపాయలను ముద్రించి ఉంటుంది. అలాగే నోటు మధ్యలో మహాత్మా గాంధీ చిత్రము అనేది ఉంటుంది. చిన్నచిన్న అక్షరాలతో భారత్ అని రాసి ఉంటుంది. అలాగే మనం ఐదు వందల రూపాయల నోటు వంచినప్పుడు ఆకు పచ్చ రంగు త్రెడ్ అనేది నీలం రంగుకు మారుతుంది. అలాగే ఈ నోటిపై గవర్నర్ సంతకం, కుడివైపున మహాత్మా గాంధీ చిత్రంలో ఆర్బి చిహ్నం ఉంటుంది. ఇక నోటు ఎడమవైపు కుడి కింద భాగంలో నెంబర్ ప్యానల్ అనేది ఉంటుంది. నోటు కుడి వైపున అశోక స్తంభం చిహ్నం అనేది ఉంటుంది. 500 రూపాయల నోటు ఎడమవైపున నోటు ముద్రించిన సంవత్సరము ఉంటుంది. ఇక అంతేకాకుండా నోట్లో స్వచ్ఛభారత్ లోగో అలాగే నినాదం అనేవి ఉంటాయి. ఇలా ఉన్నట్టయితేనే అది అసలు సిసలు నోటు అని అర్థం చేసుకోవాలి. వీటిలో ఏది మిస్ అయినా అది నకిలీ నోటుగానే నిర్ధారించుకోవాల్సి ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# పోలంపల్లిలో సేవా ధారలో జర్పుల కుటుంబం

-అభయాంజనేయ స్వామి ఆలయానికి 65వేల విరాళం



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి జర్పుల సక్కుబాయి మంగీలాల్ దంపతులు 65వేల రూపాయల భారీ విరాళాన్ని అందించారు. వారి కుమారులు రఘు, రాజ్‌కుమార్ ఈ పుణ్యకార్యంలో భాగస్వాములుగా నిలిచి తమ సేవాభావాన్ని చాటుకున్నారు.

**గ్రామాభివృద్ధికి దాతృత్వం...**

జర్పుల కుటుంబం చేసిన ఈ సేవ ఆలయ నిర్మాణానికి గట్టి పునాదిగా నిలిచింది. గ్రామస్తుల ఆధ్యాత్మికతను పెంచడమే కాకుండా గ్రామంలో సామాజిక ఐక్యతను బలపరిచే చర్యగా మారింది. ఈ విరాళం గ్రామానికి వెలకట్టలేని మద్దతు అందించిందని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.

**భవిష్యత్‌కు హామీ...**

గ్రామానికి లేదా ఆలయానికి అవసరమైన ఎటువంటి సహాయాన్నైనా చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం అని రఘు, రాజ్‌కుమార్ అన్నదమ్ములు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

**గ్రామస్తుల అండదండలు...**

ఈకార్యక్రమంలో గ్రామానికి మద్దతుగా గుగులోత్ సక్రు(మాజీ సర్పంచ్), ధరావత్ బదియా, భద్రు, బానోత్ చందర్, తులసి రామ్, గుగులోతు రాందాస్, నాగరాజు, తేజ, గాంధీ, బావసింగ్ తదితరులు పాల్గొన్నారు. వారి భాగస్వామ్యం గ్రామ అభివృద్ధికి స్ఫూర్తిదాయకమని, ఇలాంటి చైతన్యం ఇతర గ్రామాలకు కూడా ప్రేరణ కలిగిస్తుందని గ్రామ ప్రజలు అభినందించారు..

**సేవాభావానికి ఆదర్శంగా జర్పుల కుటుంబం...**

జర్పుల కుటుంబం చూపిన దాతృత్వం, గ్రామాభివృద్ధికి చేసిన సాయంతో ప్రజలకు గ్రామానికి శ్రేష్ఠ ఆదర్శంగా నిలిచింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాల ఉనికి, ఐక్యతకు దారి చూపిస్తాయి.

# అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాల వారినీ గుర్తించి అందరికీ అందేలా సంబంధిత రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, సారపాక గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ బి రాహుల్ అన్నారు. గురువారం సారపాక గ్రామ పంచాయితీలోని పాత సారపాక, కండక్ట్ కాలనీలోని ప్రజా పాలనలో ఈ నాలుగు పథకాల కోసం దరఖాస్తు చేసుకొన్ని లబ్దిదారుల జాబితా ప్రకారము ఆయన పరిశీలించారు. ముందుగా రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఇండ్లకు వెళ్లి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన కుటుంబాలకు ఆహార భద్రత కార్డు అందించడానికి ప్రభుత్వం సంకల్పించినందున ప్రజా పాలనలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న నిరుపేద కుటుంబాల వారి ఇండ్లకు వెళ్లి రేషన్ కార్డులు సర్వే చేసే సమయంలో ఖచ్చితమైన నిబంధనలు ప్రకారము ఇంటి యజమానులను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్న తర్వాతనే పూర్తి స్థాయిలో వారు వివరాలు పొందుపరచాలని, రేషన్ కార్డు అర్హత కొరకు తప్పని సరిగా పల్లె ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి సంవత్సరా ఆదాయం 1,50,000రూపాయలకు మించి ఉండకూడదని, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షలు, అంతకంటే తక్కువ ఉన్న వారిని, సాగు చేసుకునే పంట భూమి మాగాణి 3.5ఎకరాలు మెట్ట 7.5 ఎకరాలు లోపు ఉండాలని, అలాగే పక్కా ఇల్లు లేని వారు, రోజు వారి కూలీ పనులు చేసుకుని జీవించే కుటుంబాలు తప్పని సరిగా అర్హత కలిగి ఏ కుటుంబం కార్డును కోల్పోకుండా రేషన్ కార్డు జాబితాలో ఉండాలని అన్నారు. కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డు లేని పేద కుటుంబాల వారు మాత్రమే ఉండాలని, భూములు, ఆదాయం సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ద్వారా గుర్తించాలని, రేషన్ కార్డు ఒకే వ్యక్తికి ఒక చోట మాత్రమే ఉండాలని , పేదలలో అత్యంత అర్హులైన భూమిలేని వ్యక్తులు, వితంతువులు లేదా ఒంటరి మహిళ నేతృత్వంలోని గృహాలు, ప్రాణాంతక అనారోగ్యంతో ఉన్న కుటుంబాలు, హెచ్ఐవి రోగులు, కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు తప్పని సరిగా గుర్తించాలని అన్నారు. అనంతరం రెడ్డిపాలెంలోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో ఆర్ శంకర్, సారపాక ఈవో మహేష్, రెడ్డిపాలెం పంచాయితీ కార్యదర్శి బాలయ్య, ఏఎస్ఓ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం, కొండపల్లి రైల్వే లైన్ కోసం ఉద్యమిద్దాం



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** కొత్తగూడెం నుండి కొండపల్లి వెళ్లే రైల్వే లైన్ కోసం పార్టీలు కతీతంగా ఉద్యమిద్దామని రైల్వే లైన్ సాధన కమిటీ ఛైర్మన్ కొదమ సింహం పాండురంగ చార్యులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కొవ్వూరు రైల్వే లైను ఉద్యమాలతోనే మంజూరు చేయించుకున్నామని అన్నారు. అదే రీతిలో కొత్తగూడెం నుండి కొండపల్లి వరకు ప్రయాణికులు ప్రయాణించే రైలును మంజూరు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దామని అన్నారు. కొవ్వూరు అరకు ప్రయాణికులు ప్రయాణించే రైలును మంజూరు చేయాలన్నారు. గిరిజన గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్యాసింజర్ రైలును మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైల్వే లైన్ మంజూరి కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మంజూరి కోసం కృషి చేయాలన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడంలో కృషి చేసిన ఛైర్మన్ కొదమసింహం పాండురంగచార్యులను అఖిపక్ష నాయకులు ఘనంగా దృశ్యాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, తుమ్మలపల్లి సురేష్, ధారా వెంకటేశ్వరరావు, నల్లమోతు రఘుపతి, భోగి కృష్ణ, ఎస్‌కె కుమార్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తుది దశకు చేరిన యూసుఫ్ కప్

-నేడు సెమీ ఫైనల్స్



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండల కేందరలో గత 17 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లు సెమీ ఫైనల్స్‌కు చేరాయి. శుక్రవారం 2 సెమీ ఫైనల్స్ మ్యాచులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం రోజున మొదటి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి బ్యాటింట్ చేసిన స్కై లెవెన్ బూర్గంపాడు జట్టు 12 ఓవర్లకు గాను 5 వికెట్ల నష్టానికి 74 పరుగులు చేసింది. 75 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన మనీ ఎలెవన్ జట్టు 11.4 ఓవర్‌లలో ఐదు వికెట్ల నష్టపోయి 75 పరుగులు చేసి విజయం సాధించింది. బ్యాటింగ్‌లో 16 పరుగులు చేసి బౌలింగ్‌లో 2 వికెట్లు తీసిన మనీ ఎలెవన్ ఆటగాడు సిద్ధు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గెలుచుకున్నాడు. రెండవ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసినటువంటి గుంటుపల్లి 11 సారపాక జట్టు నిర్ణీత 12 ఓవర్లకు గాను 7 వికెట్ల నష్టానికి 113 భారీ పరుగులు చేసింది. 114 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ అనిల్ ఎలెవన్ భద్రాచలం జట్టు చేజింగ్‌లో 12 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసి ఓటమి చెందింది. బ్యాటింగ్‌లో 18 బంతుల్లో 33 పరుగులు చేసిన భద్రాచలం ప్లేయర్ భరత్ మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. మూడవ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేసిన ఫరీద్ లెవన్ కొత్తగూడెం జట్టు నిర్ణీత 12 ఓవర్‌లకు గాను 85 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. 86 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన న్యూస్ స్టార్స్ కొత్తగూడెం జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి 82 పరుగులు చేసి ఓటమి చెందింది. బ్యాటింగ్‌లో 17 పరుగులు చేసి బౌలింగ్‌లో 2 వికెట్లు తీసిన కొత్తగూడెం నాగేంద్ర మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు.

## యూరియా కొరత లేకుండా ఫ్రీ మార్కెట్ చేయాలి



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా ఫ్రీ మార్కెట్ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం వైరా మండలం పూసలపాడులో రైతు సమస్యలపై ఇంటింటికి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రబీ సీజన్‌లో పంటలు సాగుకు అవసరమైన ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు అందరూ సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, రైతు సంఘం మండల నాయకులు ద్రోణాదుల నాగేశ్వరరావు, పూసలపాడు సొసైటీ మాజీ వైస్ చైర్మన్ గాలి అరుణకుమారి, రైతతు సంఘం నాయకులు వడ్లమూడి మధు, గాలి శివ, ప్రేమసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టనున్న నాలుగు కొత్త పథకాలపై సర్వేను పగడ్బందీగా పూర్తి చేయాలని ఎంపీడీవో అశోక్ స్పష్టం చేశారు. గురువారం రైతువేదికలో కొత్త పథకాలపై సర్వే గ్రామ సభల నిర్వహణపై అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇటీవల జరిగిన కులగణన సర్వేలో ఇచ్చిన సమాచారాన్ని ఆధారంగా సర్వే పూర్తి చేయాలన్నారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, పథకాలపై అర్హులైన పేదలను గుర్తించి నివేదికలను అందజేయాలని సూచించారు. ఈనెల 21 నుండి 23వరకు గ్రామ సభలు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఏవో వినయ్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు , ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మంగపేట పిహెచ్‌సిని తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల పరిధిలోని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మిక తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో ప్రస్తు తం పని చేయుచున్న ఇద్దరు మెడికల్ ఆఫీసర్‌లు డాక్టర్ సాయి కళ్యాణ్, కృష్ణ దీపక్ రెడ్డి, ఆస్పత్రి సిబ్బందిని అనుసరించారు. మొదట పేషెంట్స్‌కు మందులు ఇచ్చే విభాగము వద్దకు వెళ్లి అక్కడ గల పేషెంట్స్‌తోను, మందులు ఇచ్చే ఫార్మసిస్ట్‌తోను మాట్లాడారు. పేషెంట్స్‌కు కొన్ని ఆరోగ్య సలహాలను ఇచ్చా రు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ రూమ్ జనరల్ వార్డ్, ఫార్మసీ స్టోర్ రూమ్, డెలివరీ రూమ్ అన్నింటినీ పరిశీలించి మెడికల్ ఆఫీసర్స్‌కు కొన్ని సలహాలు సూచనలు తెలిపారు.

## ఇందిరమ్మ సర్వే సరళీని పరిశీలించిన జారే



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి, చంద్రుకుంట గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వే సరళిని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాగ్రత్తగా ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలని ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఏ ఒక్కరికి నష్టం జరగకూడదన్నారు. అలాగే త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల ప్రక్రియ తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సర్వే కొనసాగించాలన్నారు. అలాగే నియోజకవర్గంలో అయిదు మండలాల నాయకులు కార్యకర్తలు కూడా వారి వారి పరిధిలో జరుగుతున్న సర్వేలలో పాల్గొని ప్రజలకు ఇబ్బంది లేకుండా సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

## అప్రెంటిషిప్ మేళను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఐటిఐ పాసైన అభ్యర్థులకు జిల్లా పరిధిలోని వివిధ పరిశ్రమలలో అప్రెంటిషిప్ మేళ, ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళ ప్రభుత్వ ఆర్ ఐటిఐ భద్రాచలం, కృష్ణసాగర్ నందు నిర్వహించుటకు నిర్ణయించడమైనదని ఆర్ ఐటిఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మచారి ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రధానాచార్యులు, పరిశ్రమల యాజమాన్యాల వారు తమ పరిధిలోని అప్రెంటిషిప్ ఖాళీల వివరాలతో ఈనెల 20 ఉదయం పది గంటలకు ప్రభుత్వ ఆర్ ఐటిఐ భద్రాచలం కృష్ణాసాగర్ నందు హాజరు కావాలని అన్నారు. కావున ఐటిఐ పాస్ అయిన అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బ్రిలియంట్ మెగా టాలెంట్ టెస్ట్

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండలంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 19వ తేదీన మెగా టాలెంట్ టెస్ట్ ఇంగ్లీష్, తెలుగు మీడియం ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించబడుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ప్రతిభను మండల స్థాయిలో నిరూపించుకోవాలని తెలిపారు. పరీక్ష విధానం 90 బిట్లు, 90 మార్కులుగా, 90 నిమిషాలు ఉంటుందని, పరీక్ష సమయం ఈనెల 19వ తేదీ(ఆదివారం) మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించడం జరుగుతుందని, సిలబస్ మాథమాటిక్స్ 30, పీఎస్ 20, ఎన్ఎస్ 20, సోషల్ 20బిట్స్ ఉంటాయని తెలిపారు. బహుమతులు ఫస్ట్ ప్రైజ్, సెకండ్ ప్రైజ్, థర్డ్ ప్రైస్, కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 20 మంది కంటే ఎక్కువ విద్యార్థులను పంపించిన పాఠశాలకు బెస్ట్ స్కూల్ అవార్డు, ఎక్కువ మంది విద్యార్థులను ప్రోత్సహించి పరీక్షకు పంపించిన ఉపాధ్యాయులకు గురుబ్రహ్మ అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. రిపబ్లిక్ డే రోజున బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ ఆవరణలో అంగరంగ వైభవంగా జరిగే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఒక రోజు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ప్యాడ్, పెన్ తెచ్చుకోవాలన్నారు. పూర్తి వివరాలకు బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ సారపాక 9705137128, 9866283566ను సంప్రదించాలన్నారు.

# సినిమా థియేటర్లలో అంతా బ్లాక్ దందా..!



**-రాజకీయ నాయకులు, పోలీస్‌లకే ముందుగా టిక్కెట్లు**
**-సాధారణ ప్రేక్షకులకు దక్కని వినోదం**
**-థియేటర్ వద్ద ప్రేక్షకుల ఆందోళన**




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లిలోని సినిమా థియేటర్ల వద్ద టికెట్ల బ్లాక్ దందా నడుస్తుంది. రెండు గంటల ముందుగా సినిమా థియేటర్ వద్దకు వెళ్లినా టికెట్లు దక్కటం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రేక్షకులు. రాజకీయ నాయకులు, పోలీస్‌లు, పేరున్న బడా బాబులకు మాత్రమే థియేటర్ యాజమాన్యాలు టికెట్లను విక్రయించుకుని సాధారణ ప్రేక్షకులకు వినోదాన్ని దూరం చేస్తున్నారు. సత్తుపల్లి పట్టణంలో గల మూడు థియేటర్లు ఒకే యాజమాన్యం ఆధ్వర్యంలో నడుస్తుండడంతో వారికి నచ్చిన విధంగా టిక్కెట్లను విక్రయిస్తూ భారీగానే సొమ్ము చేసుకుంటున్నారని ప్రేక్షకులు విమర్శిస్తున్నారు. గురువారం సాయంత్రం ఐదు గంటల సమయంలో పట్టణంలోని బాలాజీ థియేటర్ వద్ద ప్రేక్షకులు థియేటర్ యాజమాన్యంతో వాగ్వివాదానికి దిగారు. తాము చుట్టుపక్కల ప్రాంతాల నుంచి థియేటర్ వద్దకు నాలుగు గంటలకు వచ్చామని అప్పటి నుండి రెండు గంటల వరకు ఎదురుచూసినా అడ్వాన్స్ బుకింగ్ ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. టికెట్లన్నీ ఆన్లైన్ ద్వారానే అమ్మకాలు చేస్తున్నామని తామేమీ చేయలేమని అంతా ప్రభుత్వం చేస్తుందంటూ సమాధానం చెప్పి చేతులు దులుపుకుంది థియేటర్ యాజమాన్యం. ఇదే విషయంపై ఆరా తీయగా సత్తుపల్లి నియోజకవర్గానికి కూత వేటు దూరంలో ఉన్న మరో నియోజకవర్గ ఎమ్మెల్యే సుమారు 35 నుండి 45 టికెట్ల వరకు యాజమాన్యానికి చెప్పి నిలుపుదల చేశారని, మిగిలిన టికెట్లను స్థానిక రాజకీయ నాయకులకు, పోలీస్‌లకు కేటాయించిన యాజమాన్యం సాధారణ ప్రేక్షకులను వినోదానికి దూరం చేస్తున్నారు. గేటు బయట ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు ఎటువంటి సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా థియేటర్ యాజమాన్యాలు వ్యవహరిస్తుండడంతో దూర ప్రాంతాల నుంచి వినోదం కోసం వస్తున్న సాధారణ ప్రేక్షకులు టికెట్లు దొరకకపోవడంతో విచారంతో వెనుతిరుగుతున్నారు. సత్తుపల్లిలో జరుగుతున్న థియేటర్ దందాపై అధికారులు ఓ కన్నేసి సాధారణ ప్రేక్షకులకు వినోదం అందేలా చూడాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. సాధారణ ప్రేక్షకులకు సంతోషం దూరం చేస్తున్న థియేటర్ యాజమాన్యాలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# అర్హుల గుర్తింపులో ఎటువంటి పొరపాట్లు జరగొద్దు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** అర్హులైన లబ్దిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా సర్వే నిర్వహించాలని డిప్యూటీ సిఈవో నాగపద్మజ తెలిపారు. గురువారం రఘునాథపాలెం మండల పరిధిలోని కోయచలక, రేగులచలక గ్రామాల్లో సర్వే ప్రక్రియను డిప్యూటి సిఈవో నాగపద్మజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 26 నుంచి ప్రభుత్వం నాలుగు కొత్త పథకాలను అమలు చేస్తుందని వాటికి సంబంధించి అర్హుల గుర్తింపులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇంటి సర్వే ప్రక్రియ పూర్తి చేసి డేటా మొత్తం ఆన్‌లైన్‌లో పొందుపర్చి జాబితాను సిద్ధం చేయాలన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి అర్హులను గుర్తించాలని తెలిపారు. లబ్దిదారులకు సంబంధించి పూర్తి సమాచారం పొందుపర్చాలన్నారు. ప్రభుత్వ పథకాలు అనర్హులకు అందకుండా ఉండేలా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో




అశోక్‌కుమార్, ఎంపివో శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు, పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి , ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకూరి పూర్ణచందర్‌రావు, బలుసుపాటి శేషయ్య, తెల్లగొర్ల ఉష తదితరులు పాల్గొన్నారు.

# పథకాల ఎంపికకు సర్వేను శరవేగంగా పూర్తి చేయాలి

**-అభ్యంతరాలు ఉంటే గ్రామ సభల ద్వారా తెలపండి**
**-జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ**





**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పథకాల కోసం లబ్దిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా అమోదం పొందాల్సిందేనని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, కొత్తకొత్తూరు. బోదుల బండ గ్రామాలలో జరుగుతున్న క్షేత్ర స్థాయి సర్వే ను గురువారం పరిశీలించారు. స్వయంగా ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. అదే విధంగా పొలాలకు వెళ్లి సర్వే తీరు ను పర్యవేక్షించారు. సర్వేలో తీసుకుంటున్న చర్యలను అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాల కోసం జరుగుతున్న సర్వే ఈ నెల 19 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 20వ తేది నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సర్వే లో ఎంపిక చేసిన వారి జాబితా ను గ్రామ సభలో వివరిస్తారని తెలిపారు. అయితే ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభ దృష్టికి తీసుకెళ్లవచ్చునని అన్నారు. సర్వేను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. సర్వే బృందాలు నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు, నేలకొండపల్లి తహశీల్దార్ జె.మానిక్రావ్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదనరావు, ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

**సోలార్ ప్లాంట్ ఏర్పాటు కు స్థల పరిశీలన...**

ప్రతీ మండలానికి ఒక సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు గ్రామ శివారు లో ఉన్న భూమి ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ పరిశీలించారు. స్థలం కు సంబంధించిన వివరాలను స్థానిక తహశీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ కు ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్న స్థలంలోనే నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే కొత్తకొత్తూరు లో నాలుగు ఎకరాల స్థలం ను పరిశీలించారు. సోలార్ పవర్ ప్లాంట్ కు స్థలం అనుకూలంగా ఉందని అధికారులు స్థలం ను పరిశీలించారు. ఈ మేరకు సోలార్ ప్లాంట్ నిర్మాణం కు ఏర్పాట్ల పై అధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.మానిక్ రావ్, ఎంపీడీఓ యం.యరయ్య, మండల పంచాయతీ అధికార్ శివ, పంచాయతీ కార్యదర్శి బీ.రవి, ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ విస్తృత పర్యటన



**ప్రజాపక్షం/దమ్మపేట:** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ దమ్మపేట మరియు ములకలపల్లి మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా దమ్మపేట మండలం పూసుకుంట మరియు కటుకూరు గ్రామాల కొండరెడ్ల ఆవాసాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొండ రెడ్ల జీవన విధానం వారి అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను అక్కడ గిరిజనులతో మాట్లాడి తెలుసుకున్నారు. కొండ రెడ్ల అభివృద్ధికి మరియు వారి జీవన స్థితిగతులు మెరుగుపరచడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించండి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** రాజీవ్‌గృహకల్ప ఏరియాలో అదృశ్యమైన యువకుడి మృతిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ పార్టీ నాయకులు గురువారం డిమాండ్ చేశారు. బృందం ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలం పొలెపల్లి పంచాయతీపరిధిలోని రాజీవ్‌గృహకల్పలో గల మృతుడి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిం, ఓదార్చారు. అలాగే ఆ ప్రాంత సమీపంలోని సాగర్‌కెనల్ బ్రిడ్జ్ అసాంఘిక కార్యలపాలకు అడ్డాగా మారిందని, ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, బందెల వెంకయ్య, బృందం సభ్యులు మలీదు నాగేశ్వరరావు, పుల్లారావు, యాకోబ్, నాగేశ్వరరావు , జాస్మిన్, రామారావు , శారద తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతి



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మి దేవిపల్లి మండలం మైలారం గ్రామపంచాయతీకి చెందిన రైతులు గురువారం లక్ష్మీ దేవిపల్లి తహశీల్దార్ ప్రసాద్‌కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ లక్ష్మీ దేవిపల్లి మండల సహాయ కార్యదర్శి దీటి లక్ష్మీ పతి మాట్లాడుతూ మేము సాగు చేసుకుంటున్న మా రెవెన్యూ భూములకు పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వం నుండి అన్ని పథకాలు వర్తించేలా హక్కులు కల్పించాలని అన్నారు. లెనియెడల రాబోయే రోజుల్లో లక్ష్మీ దేవిపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని పెద్ద ఎత్తున రైతులతో ముట్టడిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతుల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారం జనార్ధన్, కోడి లింగయ్య, జలీల్‌పాషా, లాలు, లగడపాటి రమేష్, రెబ్బ శ్రీను, తేజావత్ బిక్షం, బానోతు భద్య, కీలోతు హనుమ, కుంజా రాంబాబు, వినోద్, ప్రభాకర్, ఈసం బాలకృష్ణ, కాటిబోయిన సతీష్, తాటి బసవయ్య, నరసింహారావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నియోజకవర్గంలోని అన్ని మండలాల వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రేషన్‌కార్డులతో పాటు పలు అభివృద్ధి పనులపై రాందాస్‌నాయక్ శాఖల వారీగా సూచనలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎక్కడ అభివృద్ధి పనుల్లో ఇబ్బంది కలగకుండా చూడాలని, అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్‌కార్డులు అందేవిధంగా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా సర్వే వివరాలను లబ్ధిదారులు ఎంపికలను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా పట్టణ కాంగ్రేస్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, ఐదు మండలాల వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతిలేని వెంచర్లపై చర్యలు తీసుకుంటాం



**ప్రజాపక్షం/బోనకల్:** అనుమతి లేని వెంచర్లపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ అన్నారు. గురువారం మండలంలోని రావినూతలలోని అనుమతి లేని వెంచర్ల ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. రావినూతలలోని సర్వే నంబరు 133, ఎక్స్‌టెంట్ ఏసి 4.00 వెంచర్ అనుమతి లేకుండా ఏర్పాటు చేశారని తెలిపారు. మండల కేంద్రంలో పాటు, గ్రామాలలో అనుమతి లేకుండా వెంచర్ల నిర్మించవద్దని తెలిపారు. ప్లాట్లు కొనుగోలు చేసుకునేవారు తప్పనిసరిగా అనుమతి ఉన్న వెంచర్లలోనే కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. వెంచర్లకు విద్యుత్, నీటి సరఫరా ఉన్నాయా? ఇతర అనుమతి ఉన్నాయా? అనేవి తప్పనిసరిగా పరిశీలన చేసుకోవాలని సూచించారు. రియల్టర్లు ప్లాట్లను విక్రయించే ముందు వాస్తవాలే తెలపాలని, ప్రజలను ఇబ్బందులకు గురిచేయ్యవద్దని హెచ్చరించారు. మండలంలో అనుమతి లేకుండా వెంచర్లు వేస్తే ప్రజలు తమ దృష్టి తీసుకురావాలని సూచించారు. పరిశీలనలో ఆయన వెంట ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్, వ్యవసాయ విస్తరణ అధికారి హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్**





**ప్రజాపక్షం/పెనుబల్లి:** ఇందిరా మహిళా శక్తి ద్వారా రుణాలు పొందిన ప్రతి మహిళ కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెండాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం పెనుబల్లి మండలంలోని వియం బంజర, పెనుబల్లిలో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసుకున్న పలు కుటీర పరిశ్రమలను ఆయన ప్రారంభించారు. మండలంలో నాలుగు టైలరింగ్ షాప్ లు, కోమలీ స్వీట్ షాపు దగ్గర యంయన్ బ్యూటీ పార్లర్, రెడీమెడ్ షాపు, ఓ ఫోటో స్టూడియోను మహిళ లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టైలరింగ్ షాప్ లో కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్ స్వయంగా కుట్టు మిషన్ పై కూర్చుని బట్టలకు కుట్టు వేశారు. రుణాలు పొంది స్వయంగా ఉపాధి పొందుతున్న మహిళలను వ్యాపార లాభ నష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా వ్యాపార పరికరాలు అవసరం అయితే రుణాలను మంజూరు చేయాలని అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు లబ్ధి చేకూరేలా తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా రుణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. రుణాలు పొందిన మహిళలు వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా బలపడాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ గంటా ప్రతాప్, ఎంపిడిఓ అన్నపుర్ణ, ఐకేపీ ఏపియం జ్యోతి, ప్రసన్న సిసిలు పాల్గొన్నారు.

# తేలిన కూలీల లెక్క..

**20 కంటే ఎక్కువ పనిదినాలకు హాజరైంది 1.63లక్షల కుటుంబాలు**



**ప్రజాపక్షం/చింతకాని :** ఇందిర్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున అందించడీనికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.ఆయా కుటుంబాలకు ప్రతి ఆరు నెలలకోసారి రూ.6వేలను ఖాతాల్లో జమచేయనున్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి వారికి ఈ నెల 26వ తేదీ నుంచి పథకం వర్తింపజేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో ఉపాధిహామీ పథకం లెక్కలు తీస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా 202324 వార్షిక ఏడాదిలో 20 రోజులు,అంతకంటే ఎక్కువ పనిదినాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1.63లక్షల కుటుంబాలు హాజరైనట్లు అధికారులు తేల్చారు.

**ధరణితో పోల్చి...**

ఉపాధి కూలీల జాబ్‌కార్డులను ఇప్పటికే ఆధార్‌తో అనుసంధానం చేశారు. దీని ఆధారంగానే కూలీలకు బ్యాంకు ఖాతాల ద్వారా కూలి చెల్లిస్తున్నారు. తాజాగా జిల్లాలో 2లక్షల కుటుంబాల వివరాలను ధరణి పోర్టల్‌తో క్రాస్ చెక్ చేస్తారు.ధరణిలో భూమి లేని వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేస్తారు. భూమి ఉన్నవారిని ఇందులోంచి మినహాయిస్తారు.

**తక్కువ విస్తీర్ణం ఉంటే....**

ప్రస్తుతం జిల్లాలో చాలా కుటుంబాలకు రెండు గుంటలు అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో భూమి ఉంది. గుంట విస్తీర్ణం ఉన్నవారికి కూడా మొన్నటి వరకు రైతుబంధు కింద రూ.250 చొప్పున అంజేశారు. ఈ విధంగా పది గుంటల విస్తీర్ణం వరకు కలిగిన రైతులు ఉన్నారు. ఇలాంటి వారు నిత్యం దినసరి కూలీలుగానే పనిచేస్తున్నారు. మరికొందరు ఇతర రంగాల్లో పనిచేసుకుంటున్నారు. కొందరు ఉపాధిహామీ పనులకు వెళ్లకుండా వ్యవసాయ ,వ్యవసాయేతర కూలీలుగా పనిచేసుకుంటున్నారు. అలాంటి వారు అధికారులు రూపొందించిన ఉపాధిహామీ కూలీల వివరాల్లో కనిపించే అవకాశం లేదు. వీరికి ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందా లేదా అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది. పథకాలన్ని గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది.

**భూమి లేని నిరుపేదలందరికి రూ.12వేలు ఇవ్వాలి : పగిళ్లపల్లి ఏసు (వ్యవసాయ కార్మికసంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు)**



భూమిలేని నిరుపేద కుటుంబాలన్నింటికి రూ.12వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి ఏసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం ఉపాధి హామీ పనికి వెళుతున్న కుటుంబాలకు మాత్రమే రూ.12వేలు ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాల్లో జాబ్ కార్డు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని భూమి లేని నిరుపేద కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఉపాధిహామీ అనుసంధానం చేయడం తగదన్నారు.వ్యవసాయ , వ్యవసాయేతర కూలీ పనులు చేసుకుంటూ భూమిలేని ప్రతి కుటుంబానికి ఎలాంటి షరతులు లేకుండా రూ.12 వేలు ఇవ్వాలి.

# జీళ్ళచెరువులో రేషన్ కార్డుల రీ సర్వే ప్రారంభం

**సర్వేను ప్రారంభించిన కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ**



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలం లోని జీళ్ళచెరువు గ్రామంలో కొత్త రేషన్ కార్డులకు రీసర్వేను కూసుమంచి మండల తహసీల్దార్ కరుణ శ్రీ గురువారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు ప్రభుత్వ పథకాలు ఈ నెల 26 నుంచి అమలు చేస్తుండగా, వాటికీ లబ్ధిదారుల ఎంపిక కోసం ఈనెల 16 నుంచి రీ సర్వే చేయాలని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి అధికారులకు ఆదేశించారు. అందులో భాగంగానే కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ ప్రారంభించారు. గ్రామంలోని లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కరుణశ్రీ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సూచనతో జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఆదేశాలు మేరకు కూసుమంచి మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ కార్డులకు లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధిదారుల లిస్ట్ ను ప్రతి గ్రామానికి ఇప్పటికే పంపించడం జరిగిందని, ఆ లిస్ట్ ను రీ సర్వే చేయాలని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు చెప్పడం జరిగిందన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్వే చేస్తున్నామని తెలిపారు. రీసర్వే ప్రక్రియ చాలా పారదర్శకంగా జరుగుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు కూడా చాలా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, బెజవాడ శ్రీకాంత్, సిబ్బంది రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి సురేందర్ రెడ్డి మరణం యువజన ఉద్యమానికి తీరని లోటు

**-రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్**

**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఏఐవైఎఫ్ నాయకులు వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి మృతిపట్ల తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ సంతాపాన్ని తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాల పట్ల చురుకైన పాత్ర నిర్వహించేవాడని సురేందర్ రెడ్డి మరణం యువజన ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా కమ్యూనిస్టుపార్టీని విడవకుండా సమస్యల పరిష్కారం కోసం పేదలకు అండగా నిలిచేవాడని కొనియాడారు. సురేందర్‌రెడ్డి మృతికి జోహార్లు అర్పిస్తు వారి కుటుంబసభ్యులకు సంతాపసానుభూతిని తెలియజేశారు. ఆయనతోపాటు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్, పివిరావు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బాణోత్ భరత్, స్వర్ణ రమేష్, వ్యవసాయకార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల రాంబాబు,మునిగెకోటేశ్వరరావు, సుదర్శన్, తోటపల్లి సీతారాములు నివాళులర్పించారు.

# లంకాసాగర్ పిహెచ్‌సిని పరిశీలించిన డిఎంహెచ్ఓ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండల పరిధిలోని లంకాసాగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతి తనిఖీ చేసారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, వాక్సిన్ స్టోరేజ్ రూమ్, ఇన్ పేషెంట్ వార్డు, ల్యాబ్ పరిశీలించారు. అలాగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డ్స్, రిజిస్టర్స్ తనిఖీ చేసి స్టాఫ్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని ఆరోగ్య సేవలు మరియు కార్యక్రమాలు రోగులకు అందేలా చూడాలని , పిహెచ్ సి అన్ని కార్యక్రమాల్లో జిల్లాలో ముందు ఉంచాలని, లంకాసాగర్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దుర్గా, సాంబశివ రెడ్డి, సిహెచ్ ఓ పూలమ్మ, పిహెచ్ఎ సుగుణ, పిహెచ్సి స్టాఫ్ సూపర్వైజర్స్ తదితరులున్నారు.

# నారపనేనిపల్లిలో ఇంటింటా అవగాహన



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలంలోని నారపనేనిపల్లి పాఠశాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఏసిఎల్‌బి సూచనల మేరకు జిల్లావిద్యాశాఖ అధికారి వైరా మండలంలోని నారపనేనిపల్లి గ్రామాన్ని సందర్శించి పాఠశాల వయసు కలిగిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి గ్రామంలో మన పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన నిర్వహించుకోవడం జరుగుతుందని, మన పాఠశాలకు రావడం వలన ప్రభుత్వం కల్పించేటటువంటి సౌకర్యాలను ఉచితంగా పొందడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన జరుగుతుందని, కావున తల్లిదండ్రులందరూ కూడా తమ పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఇంకా పాఠశాల అభివృద్ధికి అలాగే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాల్సిందిగా వివరించారు. దీంతో గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించి ఆర్థికంగా నష్టపోయే బదులు గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు పంపేందుకు సుముఖత వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు మండల విద్యాశాఖ అధికారి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# అర్హులకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/బోనకల్:** ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సహ య కార్యదర్శి జక్కుల రామారావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని సర్వేలో పేర్లు నమోదు కాలేదని, కేవలం వారి తల్లిదండ్రుల రేషన్‌కార్డులలో పేర్లు తొలగించుకున్న వారివే ఉన్నాయని అన్నారు. వివాహం జరిగి పేర్లు తొలగించుకున్న వారికే రేషన్‌కార్డులు సర్వే చేయడం అమానుషమని అన్నారు. వివాహం చేసుకున్న నూతన దంపతులు నేటికి ఐదేళ్లు నుండి పదేళ్లు గడుస్తున్నా నేటికి రేషన్‌కార్డులు అందలేదని ఆవేదన వక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించాలి

**- గ్రామ పంచాయితీ కార్యదర్శులను ఆదేశించిన ఎంపీడీవో**



**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రభుత్వ పథకాల వెరిఫికేషన్ నిబద్ధతో ప్రతి ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో సమాచారం సేకరించి నిర్ణయం తీసుకోవాలని గ్రామ పంచాయితీ కార్యదర్శులను పాల్వంచ ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం నాగారం గ్రామ పంచాయితీ పరిధిలో జరుగుతున్న రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో పరిశీలించారు. ప్రస్తుతం లబ్ధిదారుల వివరాను పరిశీలించాలని ఆయన పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో బొగ్గ నారాయణ, ఏపీవో పోరండ్ల రంగా, కార్యదర్శి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో పనిచేయాలి

**-ప్రజలకు వేగవంతంగా సేవలు అందించాలి**
**-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల సేవా దృక్పథంతో పనిచేసి వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం వేంసూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డ్రగ్స్ (మందుల) నిల్వల సద్వినియోగం , గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ మొదలగు అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన, రెస్పాన్స్ అయ్యేవిధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచన విధానంతో పనిచేయాలన్నారు. రోగులతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పనిచేయడం వైద్య శాఖలో చాలా అవసరమన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లు చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని ఈ దిశగా మొదటి నుండే గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు. మందుల వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని ఎక్కడ మందుల కొరత ఉండడానికి వీలు లేదన్నారు. ల్యాబోరేటరీని పరిశీలించి ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబోరేటరీలో పరీక్షకు కావాల్సిన పరికరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. టెలిమానస్ నిర్వహణ గురించి, ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు కలెక్టర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది పనితీరుపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని పద్ధతి మార్చుకోకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం సహించమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు సేవలు నిర్ణీత కాలంలోగా అందజేయాలని, ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేంసూరు తహసీల్దార్ ఎంపి రాజు, వైద్యాధికారులు ఇందు, ప్రియాంక, కె. శ్రీవిద్య, ఎస్‌కె హసినా, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కాపా లోహిత జన్మదిన వేడుకలు

**-నర్సింగ్ విద్యార్థినికి ఆర్థికసాయం**






**ప్రజాపక్షం/వైరా:** వైరా గ్రేట్ విజన్ క్లబ్, వైరా లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్‌ల అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వైరా సాయిబాబా మందిరంలో గురువారం ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, చంద్రకళ దంపతుల ఏకైక కుమార్తె డాక్టర్ కాపా లోహిత జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ చదువుతున్న అష్ణగుర్తికి చెందిన విద్యార్థిని కొమ్మోజి శ్రావణికి ఆర్థిక సాయం అందించారు. తదుపరి అనారోగ్యంతో బాధపడుతున్న మంతెన రాణికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరాలోని రెండు క్లబ్‌లు కూడా సేవ కార్యక్రమాల్లో మరుగ్గా పాల్గొంటున్నాయని అనేక మంది విద్యార్థిని, విద్యార్థులకు పై చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరూ సేవా గుణాన్ని అలవరచుకోవాలని పేదలను నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. అనంతరం క్లబ్ సభ్యుల మధ్య కేక్‌లు కట్ చేసి డాక్టర్ లోహితకు సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ, కిషన్‌రాయి, చెరుకూరి శ్రీనివాసరావు, మీల్స్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్


**- 12 మంది మావోయిస్టులు మృతి**

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్‌లో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లా పూజారకాంకేర్ మారేడుబాక తెలంగాణ ,సరిహద్దు అటవీ ప్రాంతంలో ఊసూరు పిఎస్ పరిధిలో ఈ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. అటవీ ప్రాంతంలో భద్రత బలగాలు గత నాలుగు రోజులుగా పెద్ద ఎత్తున కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. మావోయిస్టులు సంచారం ఉందనే పక్కా సమాచారం మేరకు సుక్మా, బీజాపూర్, దంతెవాడ జిల్లాలో సిఆర్‌పిఎఫ్, డిఆర్‌జి,కోబ్రా,ఎస్‌టిఎఫ్ సంయుక్త బలగాలతో ఆ ప్రాంతంలో కూంబింగ్ విస్తృతం చేశారు. ఒక్కసారిగా మావోయిస్టులు తారసపడటంతో ఇరు వర్గాల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నారు. సుమారు రెండు గంటలకు పైగా జరిగిన కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలంలో మృతదేహాలతో పాటు ఒక ఎస్‌ఎల్‌ఆర్ ఇతర ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాల్పుల అనంతరం అడవుల్లోనికి జారుగుతున్న మావోయిస్టుల కోసం పెద్ద ఎత్తున గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడంతో భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. వచ్చి పోయే వారి ఆరాతీస్తున్నారు. అటవీ గ్రామాల్లో నుండి ప్రధాన రహదార్లకు చేరుకునే రోడ్లను పోలీసులు తన ఆధీనంలోనికి తీసుకున్నారు. గోదావరి పరివాహకంలో గల ఫెర్రీ పాయింట్ల నిఘా పెంచారు. మావోయిస్టుల ఛత్తీస్‌గఢ్ అడవుల్లో నుండి తెలంగాణ సరిహద్దు అటవీ ప్రాంతాల్లో తలదాచుకునే అవకాశం ఉందనే సమాచారం మేరకు అటవీ గ్రామాల్లో నిఘా వ్యవస్థను కట్టుదిట్టం చేశారు. ఇదిలా ఉండగా ఒక ప్రక్క ఎన్‌కౌంటర్లు, మరో ప్రక్క ప్రెషర్ బాంబుల దాడులతో దండకారణ్యం అట్టుడుకి పోతోంది.

## నేడు మంత్రి తుమ్మల పర్యటన

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేడు ఖమ్మం నగరంలో పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ పరిధిలో గల వెలుగుమట్ల అర్బన్ పార్కును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శిస్తారు. అనంతరం ఉదయం 10 గంటలకు మూడవ డివిజన్ బల్లేపల్లిలో గల జయనగర్ కాలనీలో సిసి డ్రైన్, సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్ :** మండల పరిధి కేపీ,జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో గురువారం దేవస్థాన కార్యనిర్వహణాధికారిని ఎన్.రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పాములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**నేడు పెద్దమ్మతల్లి దేవాలయంలో టెండర్-కం-బహిరంగ వేలం...**

శ్రీ కనకదుర్గ దేవస్థానం నందు ఈ నెల 17 శుక్రవారం ఉదయం అమ్మవారికి చెందిన కొత్త కాంప్లెక్స్‌లోని షాపు నెంబర్ 04, షాపు నెంబర్ 10, రెండు ఏసీ ఫంక్షన్ హాల్స్‌ను మూడు సంవత్సరాల కాల పరిమితి లీజు/లైసెన్సు హక్కు పొందుటకు, దేవస్థానం తరపున ప్రోగు చేసిన చీరల అమ్మకం, పాత కాంప్లెక్స్‌లోని షాపు నెంబర్ 1 బొమ్మలు, బల్లలు, ఇతర వస్తువుల అమ్మకమునకు సీల్డ్ టెండర్ కంబహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిని ఎన్.రజినీకుమారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

## లొంగిపోయిన మావోయిస్టు నాయకురాలు



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ ధర్బా డివిజన్ కమిటీకి చెందిన మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యురాలు కలుము పాయికి స్వచ్ఛందంగా లొంగిపోయింది. 2009 లో మావోయిస్టు పార్టీలో చేరిన ఆమె 2012లో కేర్లాపాల్ ఏరియా కమిటీ సభ్యురాలిగా పని చేసింది. అనంతరం పలు హోదాల్లో పనిచేసిన ఆమె 2020లో ఏరి యా కమిటీ సభ్యురాలుగా, మిలీషియా కమాండర్‌గా పనిచేశారు. పాయికి అనేక విధ్వంసకర సంఘటనల్లో పాల్గొన్న ఆమెపై రూ.4 లక్షల రివార్డు కూడా ఉంది. ఆరోగ్యం సహకరించక పోవడంతో పాటు నిర్బంధం పెరిగిపోవడంతో పాటు మావోయిస్టు అగ్రనేతలు తనపై చూపు తున్న వివక్షకు బాధపడి మావోయిస్టు పార్టీలో నుండి బయటకు వచ్చేందుకు నిర్ణయించుకుని జనజీవన స్రవంతిలో కలిసేందుకు స్వచ్ఛందంగా లొంగిపోయేందుకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

## భారీ డంప్ స్వాధీనం

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులకు చెందిన భారీ డంప్‌ను భద్రాత బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. డిఆర్‌జి, బస్తర్ ఫైటర్స్ ఆధ్వర్యంలో అడవుల్లో కూంబింగ్ నిర్వహిస్తుండగా తుమ్మీవాల్ అటవీ ప్రాంతంలో నక్సల్ దాచిన డంప్‌ను బలగాలు కనుగొని స్వాధీనం చేసుకున్నాయి. ఈ డంప్‌లో 14 ఉపాకులు, 14 టిఫిన్ బాంబులు, పేలుడు పదార్థాలు, విప్లవ సాహిత్యం ఉన్నాయి. ఇదే ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న జవాన్లకు ప్రెషర్ బాంబు పేలి తీవ్రగాయాలు అయ్యాయి. గాయాలపాలైన వారిని మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన రాయపూర్ ఆస్పత్రికి తరలించారు.

## వ్యవసాయ యోగ్యం కానీ భూముల గుర్తింపు






**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని సాగు చేసే వ్యవసాయ భూములకు రైతు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి సరిత తాహసిల్దార్ పి.వి. రామకృష్ణ అన్నారు. జనవరి 26న మరో నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందని రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు. ఆత్మీయ భరోసా పథకాలు అమలు కోసం ప్రభుత్వం క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు అధికారులకు సూచనలు జారీ చేయగా జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాలతో తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించి ఆ భూములలో పరిశ్రమలు నెలకొల్పి ఉన్న వాటిని గుర్తించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో భూములను పరిశీలిస్తున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి సరిత, తాహసిల్దార్ పి.వి. రామకృష్ణ మండల వ్యవసాయ అధికారి సీతారామ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వీరయ్య సర్వేర్లు పరిశీలించి సంబంధిత వ్యవసాయ భూములలో పరిశ్రమలు గ్రానైట్ ఫ్యాక్టరీలో విద్యుత్ స్తంభాల తయారీ ఫ్యాక్టరీ సిమెంట్ బ్రిక్స్ ఇటుక బట్టీలు గ్రానైట్ క్వారీలు మొదలగు వాటిని గుర్తించడం జరిగిందని వారు తెలిపారు. వ్యవసాయ భూములలో పరిశ్రమలు కానీ వ్యాపారాలు చేయాలంటే ప్రభుత్వ అనుమతి తీసుకొని వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకొని ప్రభుత్వ అనుమతితో పరిశ్రమలు నెలకొల్పు కోవాలని వారు సూచించారు.